విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 21 ఏప్రిల్ 2025 పేజీలు : 3 వేల : 2.00

## యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామికి భక్తుల కానుకలు




హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ కు చెందిన బిరదవోలు వరశ్రీ అనే భక్తురాలు స్వామివారికి ఏడు కిలోల వెండితో చేసిన 11 కలశాలు, ఒక ఏకహారతి, ఒక ధూప హారతి స్వామివారికి సమర్పించగా, హైదరాబాద్ కు చెందిన డాక్టర్ బీవీఎస్ రాంప్రసాద్ సుమారుగా కిలో వెండితో చేసిన రెండు కలశాలు అందజేశారు. దాతలు ప్రధానాలయ ముఖ మంటపంలో స్వామివారి ఉత్సవమూర్తుల పాదాల చెంత పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో భాస్కర్ రావు చేతుల మీదుగా వెండి కలశాలు, హారతి పాత్రలను ఆలయానికి అందజేశారు.స్వామివారి సేవలో గుజరాత్ హైకోర్టు జడ్జి..యాదగిరిగుట్ట నరసింహస్వామిని గుజరాత్ హైకోర్టు జడ్జి జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్ దర్శించుకున్నారు. గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని ముఖమంటపంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఆయనకు అర్చకులు స్వాగతం పలికి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ ఈవో భాస్కర్ రావు లడ్డూప్రసాదం, స్వామివారి శేషవస్త్రాలు అందజేసి నారసింహుడి ఫొటోను బహూకరించారు.

## నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రైతు మహోత్సవ కార్యక్రమం



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగే రైతు మహోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాటు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు , ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఉదయం 11.00 గంటలకు ప్రారంభిస్తారని అన్నారు.మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో రైతులు వారు పండించిన వ్యవసాయ ఉత్పత్తులతో పాటు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తులు సైతం ప్రదర్శనలో ఉంచనున్నారని, దీనికోసం సుమారు 150 స్టాల్స్ ఏర్పాటు చేయడంజరిగిందని వివరించారు. వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మత్స్య శాఖల శాస్త్రవేత్తలు, నిపుణులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు నూతన వ్యవసాయ పద్ధతులపై మూడు రోజుల పాటు వర్క్ షాపు నిర్వహించనున్నారని కలెక్టర్ తెలిపారు. పురస్కారాలు అందుకున్న అభ్యుదయ రైతులతో పాటు రైతు ఉత్పాదక సంస్థలు తమ అనుభవాలు పంచుకునేందుకు రైతు మహోత్సవం వేదికగా నిలవనుందని అన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లాలో వర్షం బీభత్సం




యాదాద్రి భువనగిరి జిల్లాలో వర్షం బీభత్సం సృష్టించింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం,ఈదురు గాలులతో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది.కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వర్షం కూడా కురిసింది. బలమైన ఈదురు గాలులలో భువనగిరి, చిట్యాల ప్రధాన రహదారిపై రోడ్డుకు అడ్డంగా చెట్టు విరిగి పడ్డాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేల కూలాయి. జేసీబీతో చెట్లను తొలగించి ట్రాఫిక్ ని క్లియర్ చేశారు వలిగొండ పోలీసులు. మరోవైపు వలిగొండ మండలంలోని పలుచోట్ల ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. రోడ్లపై చెట్లు, విద్యుత్ తీగలు పడిపోవడంతో ప్రయాణాలకు ఆటంకం ఏర్పడింది. కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వర్షం కూడా కురిసింది.పంటలకు నష్టం కలిగించింది

## తెలంగాణ ఆర్టీసీలో తొందరలో ఉద్యోగ అవకాశాలు



తెలంగాణ ఆర్టీసీలో తొందరలోనే 3038 ఉద్యోగాలను భర్తీ చేయడానికి ప్రభుత్వం రెడీ అవుతోంది. చాలాకాలంగా ఆర్టీసీలో ఉద్యోగ నియామకాలు జరగలేదు. రిటైర్ అయ్యే ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేయక, అప్పటికే భర్తీ చేయాల్సిన ఖాళీలను కూడా ప్రభుత్వం భర్తీ చేయలేదు.ఫలితంగా రిటైర్ అవ్వగా సర్వీసులో ఉన్న ఉద్యోగులు, కార్మికుల మీద పనిభారం విపరీతంగా పెరిగిపోయింది. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ సమీక్షల్లో ఉద్యోగాల భర్తీ అవసరాన్ని గుర్తించింది. అందుకనే 3038 ఉద్యోగాలను భర్తీ భర్తీచేయబోతున్నట్లు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు.ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీకి తొందరలోనే ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వబోతున్నట్లు మంత్రి తెలిపారు. సుదీర్ఘకాలం తర్వాత ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభిస్తుండటం పట్ల మంత్రి హర్షం వ్యక్తంచేశారు. 3 వేల ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అన్నీ అనుమతులు ఇచ్చినట్లు మంత్రి చెప్పారు. నోటిఫికేషన్ జారీ అవ్వటమే మిగిలిందన్నారు. సాధ్యమైనంత తొందరలోనే నోటిఫికేషన్ జారీ అవుతుందన్నారు. రేవంత్ నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు.మహాలక్ష్మి పథకంలో ఉచిత ప్రయాణం ద్వారా ఇప్పటికి 165 కోట్ల కోట్ల మంది మహిళలు బస్సుల్లో ప్రయాణం చేసినట్లు మంత్రి చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణాల ద్వారా 165 కోట్ల మంది రూ. 5500 కోట్లను ఆదా చేసినట్లు ప్రకటించారు. మహాలక్ష్మి పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయడం కోసం కొత్త బస్సులు కొంటున్నట్లు చెప్పారు. భర్తీ చేయబోయే ఉద్యోగాల్లో డ్రైవర్లే 2 వేలమంది ఉంటారన్నారు. శ్రామికులు 743, డిప్యూటీ సూపరెండెంట్ (ట్రాఫిక్) పోస్టులు 84, డిప్యూటీ సూపరెండెంట్ పోస్టులు 114, డిపో మేనేజర్/అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పోస్టులు 25, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ పోస్టులు 18, అసిస్టెంట్ సివిల్ ఇంజనీర్ పోస్టులు 23, సెక్షన్ ఆఫీసర్ (సివిల్) పోస్టులు 11, అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులు 6, మెడికల్ ఆఫీసర్ జనరల్ పోస్టులు 7, మెడికల్ ఆఫీసర్ స్పెషలిస్టు పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయబోతున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 15 మాసాల్లోనే వివిధ శాఖల్లో 60 పోస్టులు భర్తీ భర్తీచేసినట్లు పొన్నం తెలిపారు. మరోసారి భారీ స్థాయిలో ఉద్యోగాల భర్తీకి రంగం సిద్ధం అయినట్లు చెప్పారు.

## ఫ్రెండ్స్‌తో కలిసి క్రికెట్ ఆడుతూ గుండె పోటుతో

# కెనరా బ్యాంక్ ఉద్యోగి మృతి




బోయిన్ పల్లిలో నివాసం ఉంటున్న ప్రణీత్ కెనరా బ్యాంక్ ఉద్యోగి అని తెలిసింది. ఆదివారం ఉదయం ప్రణీత్ ఫ్రెండ్స్?తో కలిసి క్రికెట్ ఆడడానికి త్యాగి క్రికెక్ గ్రౌండ్?కి వెళ్లాడు. క్రికెట్ ఆడుతూ కింద పడిపోవడంతో తోటి స్నేహితులు ఆసుపత్రికి తీసుకువెళ్లాగా అప్పటికే ప్రణీత్ మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. గుండె పోటు అయి ఉండొచ్చని వైద్యులు భావిస్తున్నారు. క్రికెట్ ఆడుతుండగానే దురదృష్టవశాత్తూ ఇలా జరిగింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. గుండె జబ్బు అనేది కరోనరీ ఆర్టరీ వ్యాధి. కార్డియాక్ అరెస్ట్, గుండెపోటులు జీవన శైలిలో మార్పులు, వైద్యపరమైన చికిత్సలతో నివారించవచ్చు. గుండెపోటు రాగానే చాలా మందికి ఆందోళనకు గురవుతారు. దాని వల్ల కొన్నిసార్లు వారి గుండె ఆగిపోవడం కూడా జరుగుతుంది. కార్డియాక్ అరెస్ట్, గుండెపోటు.. ఈ రెండు గుండెకు సంబంధించిన తీవ్రమైన వ్యాధులు. వీటిని ప్రారంభంలోనే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదాన్ని నివారించవచ్చు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## కామారెడ్డి జిల్లా నీటి ఎద్దడి...




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో ఎండకాలం ఆరంభం నుంచే నీటి ఎద్దడి ప్రారంభమైంది. అశోక్‌నగర్, భవనీనగర్, పీఎంహెచ్ కాలనీ, కొత్త సాయిబాబా గుడి రోడ్డు తదితర కాలనీల్లో నీటి సమస్య తలెత్తింది. మిషన్ భగీరథ నీళ్లు సరిగా సరఫరా కావడం లేదు. వచ్చే కొద్ది పాటి నీళ్లు ప్రజల అవసరాలు తీర్చడం లేదు. దీంతో నీటి కోసం అనేక కష్టాలు పడక తప్పడం లేదు. పాలకవర్గ పదవీ కాలం ముగియడంతో తమ సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. అధికారులకు విన్నవించినా.. ఫలితం లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.ఇప్పటికే పలువురు అధికారులు, కలెక్టర్ నీటి ఎద్దడిపై సమీక్షలు నిర్వహించారు. అయినా సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉన్నది. ఇటీవల వరంగల్ నుంచి ప్రాంతీయ సంచాలకుడు షాహెద్ మసూద్ అలీ జిల్లాలోని మున్సిపాలిటీల్లో నీటి ఎద్దడిపై బల్దియా అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో పట్టణంలో నీటిని సరఫరా చేయడానికి కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ కొత్తగా పది ట్యాంకర్లను ఇటీవల ప్రారంభించారు.వాటి ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. మరోవైపు బల్దియా ఎన్నికలు త్వరలో నిర్వహించనున్న నేపథ్యంలో స్థానిక నాయకులు నీటి సమస్యను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఎన్నికల బరిలో నిలువాలని భావిస్తున్న పలువురు నాయకులు.. తమ కాలనీ ప్రజల నీటి అవసరాలు తీర్చేందుకు ట్యాంకర్లను ఏర్పాటుచేస్తున్నారు. వాటి ద్వారా పోటీ పడి మరీ నీటిని సరఫరా చేస్తున్నారు. కాలనీవాసులు తమ ఇండ్ల ఎదుట డ్రమ్ములను ఏర్పాటు చేసుకొని, నీటిని వినియోగించుకుంటున్నారు.

# సొంత నిధులతో బోర్ వేయించిన నాయకులు



**జహీరాబాద్, ఏప్రిల్ 20 (మన వార్త):** తెలంగాణ రాష్ట్ర సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దం ఉజ్వల్ రెడ్డి లు తమ సొంత నిధులతో మంచి నీటి బోరు వెయించినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ పట్టణం బాగారెడ్డి పల్లీ లో ఉన్న నీటి సమస్యను స్థానిక ప్రజలు గిరిధర్ రెడ్డి కి ఉజ్వల్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లారు. వారు స్పందించి బోర్ వేయిస్తామని హామీ ఇచ్చి ఆదివారం రోజున బోర్ డ్రిల్ చేసేందుకు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ ఛైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి పూజా కార్యక్రమం నిర్వహించి బోర్ తవ్వకాన్ని ప్రారంభించారు. ప్రజలు నీటి కష్టాలు పడకుండా ఉండేందుకు బోర్ డ్రిల్ చేయిండం పట్ల స్థానిక ప్రజలు హర్షవ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ళ శ్రీకాంత్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె జగదీశ్వర్ రెడ్డి, జగదీష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి కరపత్రాలు ఆవిష్కరణ..



**ఇల్లంతకుంట ఏప్రిల్ 20 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఈ నెల 30 తారీఖున మహనీయుల కమిటీ కన్వీనర్ సావనపెల్లి రాకేష్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి సభ నిర్వహించడం జరుగుతుంది ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ కార్యక్రమానికి సంబంధిత కరపత్రాలు ఆదివారం రోజున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా సంబంధిత కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ ఈనెల 30న నిర్వహించే మహనీయుల జయంతి సభకు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పూట్కూరి వెంకటరమణ రెడ్డి,గుడిసె ఐలయ్య యాదవ్,మాజీ ఏఎంసి చైర్మన్ మామిడి సంజీవ్,రెడ్డి సంఘం జిల్లా నాయకులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,దళిత సంఘాల జిల్లా నాయకులు పసుల వెంకన్న,కాసుపాక శంకర్,మాజీ సర్పంచ్ లు ముత్యం అమర్ గౌడ్,ఎలుక లక్ష్మి-స్వామి,మాల మహానాడు మండల అధ్యక్షులు ఎలుక రామస్వామి,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు,ప్రధాన కార్యదర్శి,సావనపెల్లి శంకర్,మైనార్టీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎండి ఉస్మాన్,స్పోర్ట్స్ క్లబ్ ఇల్లంతకుంట అధ్యక్షులు మామిడి రాజు,యువజన సంఘాల నాయకులు మామిడి విజయ్,మచ్చ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న సన్నిధిలో భక్తుల రద్దీ...



**వేములవాడ ఏప్రిల్ 20 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి శనివారం రాత్రి వేములవాడకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకున్న భక్తులు ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించారు. ధర్మదర్శనం, శీఘ్ర దర్శనం క్యూలైన్‌లో భక్తులు శ్రీస్వామి దర్శనం కోసం బారులు తీరారు. శ్రీపార్వతి దేవి అమ్మవారికి ఓడిబియ్యం పోసి కనుములను సమర్పించుకున్నారు. అనంతరం అనుబంధ ఆలయాల్లో కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు, బద్దిపోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. రాజన్న ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈవో వినోద్‌రెడ్డి నేతృత్వంలో పర్యవేక్షించారు.

# పెళ్లిరోజు సందర్భంగా రాజన్న సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దంపతులు



**వేములవాడ ఏప్రిల్ 20 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దంపతులు పెళ్ళి రోజు పునస్కరించుకొని ఆదివారం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు స్వస్థితో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు ఆశీర్వదించగా, ఏఈఓ బ్రాహ్మన్నగారి శ్రీనివాస్ స్వామి వారి శేష వస్త్రం,లడ్డు ప్రసాదాలు అందజేశారు.

# శంకరపట్నంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు



**శంకరపట్నం:ఎప్రిల్20(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.అడ్ హక్ కమిటీ కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు మోరే ప్రభాకర్ ఆధ్వర్యంలో మొలంగూర్ శివాలయంలో చంద్రబాబు నాయుడు పేరు మీద అర్చన చేయించి,ప్రత్యేక పూజలు చేశారు. చంద్రబాబు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరుకున్నారు.అనంతరం శంకరపట్నం మండల కేంద్రంలో మరియు మొలంగూర్ గ్రామంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అభివృద్ధికి దారులు వెతకడానికి తపనపడే దమ్మున్న నాయకుడు,పోరాటయోధుడు అలుపెరగని శ్రామికుడు,నిరంతరం ప్రజల కోసం ఆలోచించే నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దాసారపు సాగర్,కదిరే కొమురయ్య,బైరి తిరుపతి,షాబీర్,జంపాల చిట్టిబాబు,మోరే బసంత్,తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి



**-భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**

25 సంవత్సరాల క్రితం మొదలు పెట్టిన తెలంగాణ ఉద్యమం.. ఎందరో తెలంగాణ విద్యార్థుల అమరుల త్యాగఫలం ఈ తెలంగాణ రాష్ట్రం..14 సంవత్సరాలు తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి భారతదేశంలో ఒక సువర్ణ తెలంగాణను స్థాపించిన ఏకైక వ్యక్తి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు , నిరుద్యోగులకు , విద్యార్థులకు , రైతులకు ఎన్నో అవకాశాలు కల్పించిన అపర భగీరథుడు చంద్రశేఖర రావు..సంక్షేమ పథకాలతో పల్లెల్లో వెలుగు నింపిన తెలంగాణ సూర్యుడు చంద్రశేఖర రావు..బంగారు తెలంగాణ గా ఏర్పడ్డ తెలంగాణను అప్పుల తెలంగాణగా గుర్తింపు తెచ్చినటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం..సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను 20 సంవత్సరాలకు వెనుక నెట్టి రాష్ట్ర ప్రజలను ఇబ్బందు పాలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం..మళ్లీ తెలంగాణ అభివృద్ధి చెందాలంటే తెలంగాణకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గమరల సారథ్యం వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది..కావున వరంగల్ లో జరిగే 25వ రజతోత్సవ సభను భువనగిరి నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రజలందరూ కూడా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.

# తులసి వనంలో గంజాయి మొక్కలు మొలుస్తున్నాయి



**-కూకటి వేళ్ళతో పెకిలించాలి..**

**-ఐద్వా రాష్ట్ర జాత సభలో ఐద్వా జాతీయ నాయకురాలు జ్యోతి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ సాయుధ పోరాటం నడిపి నిజాం రజాకార్ ల , దొరల తరిమిన గడ్డపై తులసి వనంలో గంజాయి మొక్కల లాగా మతోన్మాద పార్టీలు పాగా వేయడం కోసం ప్రయత్నిస్తున్నాయని , మతోన్మాద పార్టీలను కూకటివేళ్లతో పెకిలించివేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) జాతీయ నాయకురాలు జ్యోతి మహిళకు , ప్రజలకు పిలుపునిచ్చారు. మహిళా హక్కుల పరిరక్షణ కోరుతూ ఐద్వా రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర యాత్ర శనివారం రోజు సాయంత్రం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా అంబేద్కర్ విగ్రహం నుండి ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రిన్స్ చౌరస్తాలో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది.ఐద్వా రాష్ట్ర అధ్యక్ష , కార్యదర్శులు అరుణ జ్యోతి , మల్లు లక్ష్మి , రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కావాలని మనువాద సిద్ధాంత బిజెపి చెప్తుందని కానీ నేడు కాలం మారిందని మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. మోడీ ప్రభుత్వం మహిళల శ్రమ దోపిడీ కోసం 12 గంటలు లేబర్ కోడ్ ల రూపంలో తీసుకొచ్చారని , దీనికి వ్యతిరేకంగా మహిళలు హక్కుల కోసం ఎనిమిది గంటల పని కోసం సావిత్రి బాయి పూలే స్ఫూర్తితో ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సభలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాలత , జిల్లా అధ్యక్షురాలు రామేశ్వరి , జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి లు పాల్గొనగా ఐద్వా జాతాకు సంఘీభావంగా వ్యకాస జిల్లా కార్యదర్శి కొండమడుగు నర్సింహ , రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్ , సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం , సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ , సిఐటియు పట్టణ కార్యదర్శి గంధమల్ల మాతయ్య , యస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు , పి యన్ యం జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ , వివిధ సంఘాల నాయకులు సంపూర్ణ మద్దత్తు ప్రకటించారు. ఈ సభలో ఐద్వా జిల్లా కమిటి సభ్యులు మాయ రాణి , దొడ్డి అండాలు , ఆవుల కళమ్మ , యండి రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ పునర్నిర్మాణంలో దర్గాకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలి



**-బిజెపి నాయకులు, మాజీ కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు..**

**వేములవాడ ఏప్రిల్ 20 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ కమిటీ చైర్మన్ కు దర్గాకు ప్రత్యేక స్థలం కేటాయింపు పై బిజెపి నాయకులు, మాజీ కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు మీడియా ద్వారా విన్నవించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాదాపుగా 400 కోట్ల రూపాయలతో దక్షిణ కాశీగా పిలవబడే శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయం వేములవాడ దేవాలయాన్ని అభివృద్ధి చేయడానికి సిద్ధపడింది ఇట్టి అభివృద్ధిలో భాగంగా దేవాలయం అంతర్ ప్రాంగణంలో కొన్ని కట్టడాలను తొలగించి దేవాలయ ప్రాంగణ విస్తరణ అనంతరం తిరిగి పున ప్రతిష్ట చేయడానికి సిద్ధపడినట్లు ప్రభుత్వ పెద్దలు మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. వేములవాడ దేవాలయం మహా పుణ్యక్షేత్రమైనది స్థల పురాణం శాసనాల ప్రకారం వేద పండితులు నియమి నిష్ఠలతో యజ్ఞ హోమాలతో వేదమంత్రోచ్చరణతో దేవాలయాన్ని చాలక్యుల కాలంలో దేవాలయం నిర్మించి స్వామి వారి ప్రాణ ప్రతిష్ట చేయడం జరిగింది. ఇంతటి వైభవోపేతమైన దేవాలయానికి నిత్యం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారు. రానురాను స్వామివారిని నమ్మకంతో లక్షలాదిమంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉన్నందున దేవాలయ విస్తీర్ణం పెంచుతున్నప్పుడు ఆ దేవాలయంలో అంతర్ ప్రకారాలను కొన్ని నిర్మాణాలను తొలగిస్తున్నప్పుడు ఒక దురుద్దేశంతో కోట్లాదిమంది హిందువులు పూజించే ఆ పరమశివునికి ప్రతిరూపమైన లింగాన్ని అపవిత్రం చేసిన వ్యక్తి యొక్క దర్గాను కూడా విస్తీర్ణంలో భాగంగా తొలగించి తిరిగి దేవాలయ విస్తరణ అనంతరం నిర్మించుకోమని లేదా ఆలయం బయట రెండు మూడు గంటల స్థలం కేటాయించి ఆ దర్గా నిర్వహణ జరుపుకోమని ఆ దర్గా నిర్వహణ చేసుకునే కుటుంబానికి సూచన చేయవలసిందిగా మనవి చేస్తూ ఎందుకంటే ఆ దర్గాలో ఉన్న సమాధి వద్ద చాలా సందర్భాల్లో మాంసాహారం నైవేద్యం సమర్పించే ఆచారం ఉంది కనుక దానివల్ల దేవాలయ పవిత్రత దెబ్బతింటుంది కనుక దీనిపై ప్రభుత్వం వెంటనే ఆలోచించి అందరి పక్షాన ఒకే రకమైన వ్యవహారం చేయాలని దేవాలయ అభివృద్ధికి నిర్మొహమాటంగా సహకరించే కోట్లాది హిందువుల మనోభావాలను గౌరవించాలని కేవలం దేవాలయం పట్ల వివక్షత చూపకుండా అభివృద్ధిలో భాగంగా దర్గాను కూడా తరలించి దేవాలయం మరింత విస్తరణ చేసి హిందువుల మనోభావాలను గౌరవించాలని మనవి చేస్తూ మీడియా ద్వారా ఈ ప్రభుత్వానికి మనవి చేస్తున్నాము అన్నారు..

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహసిల్దార్ రజనీకుమారి




**రామయంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 20**

రామయంపేట ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో రామయంపేట కార్డియాల రాయిలాపూర్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానికతహసిల్దార్ రజనీకుమారి ప్రారంభించారు, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాల ప్రారంభించడం జరిగిందని ఆమె తెలిపారు, రైతులు దళారులను నమ్మి మోసపోద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే తాము పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవాలని ఆమె రైతులకు సూచించారు, ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రజనీకుమారితోపాటుసొసైటీ చైర్మన్ బాదే చంద్రం, సొసైటీ సెక్రెటరీ నర్సింలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, మాజీ ఎంపీపీ రమేష్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకుడు చౌదరి సుప్రభాత రావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దేమే యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొసెస్ చాయ్ చాంపియన్షిప్లో రాణించిన కృష్ణకు బహుమతి అందిస్తున్న పిఓ



**జైనూర్,ఏప్రిల్ 20 ( మన వార్త )** ముంబైలో ఈనెల 22న జరిగే వరల్డ్ పవర్ ఛాంపియన్షిప్ ప్రోగ్రాంలో జై నూరు మండలలోని పానపటార్ బాలురు ఆశ్రమలతో పాఠశాలలో చదువుకుంటున్న ఐదవ తరగతి విద్యార్థి దుర్వా కృష్ణ పాల్గొంటున్నారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారాసింగ్, ఆ పాఠశాల ఉపాధ్యాయులు ధర్మరాజు నూర్ సింగ్ తెలిపారు. దుర్గా కృష్ణ రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయి లెవెల్ లో ప్రథమ స్థానం రానించి ఐటీడీఏ పీవో కుష్బూ గుప్త చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారని వారు తెలిపారు. ప్రతిభ కనబరిచిన కృష్ణకు ముంబైలో జరిగే వరల్డ్ పవర్ ఛాంపియన్ షిప్ ప్రోగ్రాం లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.

# బి జెడ్ సి పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**జమ్మికుంట, ఏప్రిల్ 20( మన వార్త (ప్రతినిధి):** స్థానిక చాణక్య డిగ్రీ మరియు పీజీ కళాశాల లో 2004- 2007 బి జెడ్ సి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. డిగ్రీ పూర్తి అయి 18 సంవత్సరాలు గడిచిన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఇప్పటివరకు ఎంతోమంది పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులను అత్యున్నత స్థాయికి తీసుకువచ్చిన చాణక్య కళాశాల యాజమాన్యాన్ని కొనియాడారు. ఈ బ్యాచ్ లో సైంటిస్టులు వ్యాపారవేత్తలు వివిధ వృత్తులలో స్థిరపడిన విద్యార్థులు వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ధబ్బెట రవీందర్, డైరెక్టర్ ప్రభాకర్, అకాడమిక్ డైరెక్టర్ ఆకినపల్లి శ్రీనివాస్, విజేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, బిక్షం, గందే ప్రవీణ్ కుమార్, మధుసూదన్ శ్రీనివాస్, శివ పూర్వ విద్యార్థులు బాలకృష్ణ శంకర్, స్రవంతి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అద్దంకిని కలిసిన రాజభద్రయ్య



**హనుమకొండ ఏప్రిల్ 20(మనవార్త ప్రతినిధి):** ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య ఆదివారం హన్మకొండలోని హరిత హోటల్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కు బోకే అందించి, శాలువాతో ఘనస్వాగతం పలికారు. రెండు రోజుల పాటు హరిత హోటల్ లో జరిగే ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో పాల్గొనడానికి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ హన్మకొండకు వచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్, బొడ్డు ప్రసాద్, బాబు, అదరసాని శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గంభీరావుపేట ఏప్రిల్ 20 మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండలం లింగన్న పేట జిల్లా పరిషత్ పాఠశాలలో 1997-98 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థులు కలుసుకుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటు ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యను బోధించిన నాటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ చాలా సంవత్సరాల తర్వాత అప్పట్లో చదువుకున్న మిత్రులను కలవడం చాలా సంతోషకరమని ఈ పాఠశాలల్లో చదివి కొందరు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రైవేటు రంగాల్లో రాణిస్తున్నామని క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహిస్తామని అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



**హసన్ పర్తి ఏప్రిల్ 20(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని జయగిరి, అనంతసాగర్, ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సుమారుగా ఎంత ధాన్యం వస్తుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద చేసిన ఏర్పాట్లను నిర్వాహకులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల సందర్శన హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ లోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సందర్శించారు. ఈ పాఠశాలలో ఎంజేపి బ్యాక్లాగ్ సెట్ ఎంట్రన్స్ టెస్ట్ సెంటర్ ఏర్పాటు చేయగా పరీక్షా కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును అదనపు కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు నిల్వచేసిన వంటగది, స్టోర్ రూమును అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, ఆహార పదార్థాలను అందించాలని సూచించారు. కూరగాయలు, ఇతర పదార్థాలు నాణ్యతగా ఉండాలన్నారు. భోజన శాల వంటగది పరిశుభ్రంగా ఉండాలని సూచించారు.

# ట్రాక్టర్ల డ్రైవర్ లపై కేసు నమోదు

**జైనూర్, ఏప్రిల్ 20 ( మన వార్త )** మద్యం సేవించి ట్రాక్టర్లు నడుపుతూ ఇద్దరు ట్రాక్టర్ డ్రైవర్లను డ్రంక్ అండ్ డ్రైవ్ లో పరీక్షించి కేసు నమోదు చేసినట్లు జైనూర్ ఎస్సై రవికుమార్ తెలిపారు. కెరమేరి మండలానికి చెందిన ఇద్దరు ట్రాక్టర్ డ్రైవర్లు మద్యం సేవించి ట్రాక్టర్లను అతివేగంగా నడిపిస్తూ జైనూర్ వైపు తీసుకువస్తుండగా వాహనాల తనిఖీలో వారిని పరీక్షించగా మద్యం సేవించినట్లు నిర్ధారణ అయిందని దీంతో ఇద్దరు డ్రైవర్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

# మర్రిపల్లిగూడెంలో ఘనంగా వనం ఎల్లమ్మ తల్లి పండగ సంబరాలు



**కమలాపూర్ ఏప్రిల్ 20 (మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు)**
హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామంలో వనం ఎల్లమ్మ ప్రథమ వార్షికోత్సవంలో ఐదు రోజుల పాటు జరిగే ఈ పండగలో భాగంగా ఆదివారం రోజున గౌడ కులస్థులు అందరూ కలిసి మహిళలు మంగళహారతితో, మగవారు జల బిందలతో మరియు డప్పు చప్పుళ్లతో వెళ్లి ఎల్లమ్మ తల్లికి పంచామృతాలతో అభిషేకం చేసారు. ఆ తరువాత పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం జరిగింది కావున గ్రామంలో పండగ వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధికంగా వచ్చి విజయవంతం చేసారు

# మదీనా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలోఘనంగా ఈద్ మిలాప



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 20( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోగల రామవరం 14వ నెంబర్ ప్రాంతం నందున్న మదీనా మస్జిద్ ప్రాంగణంలో ఉస్మాన్ పాషా అధ్యక్షతన రామవరం లోని అన్ని వర్గాల ప్రముఖులందరిని ఆహ్వానించి కులమతాలకు అతీతంగా ఘనంగా ఈద్ ముబారక్ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలోసీపీఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 8 వ వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య , మాదిగ సంఘం అధ్యక్షులు కొయ్యడ వెంకన్న , చిన్న వ్యాపారస్తుల సంఘం, మరియు అభ్యుదయ కవి సీనియర్ సిపిఐ పార్టీ నాయకులు తూముల శ్రీనివాస్, ,కనుకుంట్ల శ్రీనివాస్ ,మైనార్టీ జిల్లా నాయకులు జానీ పాషా , ఎం ఆర్ పీ ఎస్ నాయకులు హరిబాబు , కుమార్ , ఐఎంఏ జిల్లా నాయకులు చాంద్ పాషా ,పాత్రికేయ మిత్రులు ఉమాకాంత్ , రవి వర్మ పాల్గొని ప్రసంగించారు. ఈద్ మీలాప్ కార్యక్రమంతో కులమతాలకు అతీతంగా అందరూ ఒకే వేదిక పై రావడం సంతోషదాయకం అని భిన్నత్వం లో ఏకత్వానికి ఇలాంటి కార్యక్రమాలు పునాది అని పలువురు అన్నారు. హిందూ ముస్లిం క్రిస్టియన్ లు అని తేడా లేకుండా అందరూ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి మెలగాలని రానున్న రోజుల్లో యువతకు ఆదర్శంగా నిలవాలని పలువురు అన్నారు. మతతత్వ మతోన్మాద శక్తుల నుండి యువతను కాపాడుకోవాలని ,సర్వమత సౌభ్రాతృత్వాన్ని సాధించడానికి ఇలాంటి కార్యక్రమాలు పునాదులు అని పలువురు అన్నారు. ఈ కార్యక్రమం లో మస్జిద్ ప్రధాన కార్యదర్శి అంకుష్, మైనార్టీ నాయకులు జమీల్ , జావేద్ మొహమ్మద్, యాకూబ్ పాషా,ఆలిం , ఖాజా, గౌస్, సయ్యద్ యాకూబ్, అలి,నాయకులు బొంకూరు పోషం ,శనిగరపు కుమార్, జంగం కృష్ణ, మదనయ్య తదితరులు పాల్గొన్నారు.

# అవాస విద్యాలయంలో ప్రవేశ పరీక్షకు అనూహ్య స్పందన..



**– ప్రవేశ పరీక్ష రాసిన 536 మంది విద్యార్థులు...**

**జమ్మికుంట, ఏప్రిల్ 20( మన వార్త ప్రతినిధి):**
పచ్చని ప్రకృతి నడుమ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యతో పాటు దైవభక్తి,దేశభక్తి,సంస్కృతి సంప్రదాయాలను నేర్పే చదువులమ్మ ఒడి ఆ పాఠశాల. ఉదయం 4.45 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు విద్యార్థులకు చదువులతో పాటు వివిధ యాక్టీవిటీల్లో శిక్షణనిస్తారు. ఈ పాఠశాలలో హస్టల్ వసతితో పాటు డే స్కాలర్ సౌకర్యం కూడా ఉంది. విద్యార్థులను క్రమశిక్షణ గల విద్యార్థులుగా తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడం పాఠశాల ముఖ్య ఉద్దేశ్యం. అదే జమ్మికుంట శివారులోని కేశవాపురం శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం. ఇంగ్లీష్ మీడియం ఎఫెక్ట్ తో సరస్వతీ శిశుమందిరాలు కాస్త వెనుకబడినప్పటికీ ఆవాసం మాత్రం వాటిని తలదన్నేలా ముందుకు దూసుకుపోతుంది. ఇప్పటికీ ఆ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్ధులు నేర్పించాలన్నది తల్లిదండ్రుల కల. ఇప్పటికే వేలాది మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసి. ఉన్నత శిఖరాల పై కూర్చోబెట్టిన ఆవాసం. ఇప్పుడు 205-26 విద్యా సంవత్సరం కోసం సిద్ధమైంది. 2025-26 విద్యాసవత్సరం కోసం విద్యార్థులకు ప్రవేశ పరీక్షను ఆదివారం నిర్వహించారు. ఈ ప్రవేశ పరీక్షలో 4వ తరగతి నుండి 10 వ తరగతి వరకు 536 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రవేశ పరీక్ష జరుగుతున్న సందర్భంలోపాఠశాల అధ్యక్షులు ముక్కా జితేందర్ గుప్తా,పాఠశాల సమితి అధ్యక్షులు చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పాఠశాల కార్యదర్శి చిదురాల భాస్కర్,కరీంనగర్ జిల్లా కార్యదర్శి తెల్ల రాజమౌళి, మంజుల మాతాజీ, జయంతి మాతాజీ, కమిటీ సభ్యులు మరియు ప్రబంధకారిణి సభ్యులందరూ పరీక్ష జరుగుతున్న విధానాన్ని పరిశీలించారని పాఠశాల ప్రధానాచార్యులు పొల్సాని సుధాకర్ రావు తెలిపారు. శ్రీ విద్యారణ ఆవాస గురుకుల విద్యాలయంలో సీట్ల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించగా 536 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాశారని పాఠశాల ఆచార్య బృందం తెలిపారు. ఈ పరీక్షకు ఇంత ఎక్కువ స్పందన రావడం కొరకు కృషి చేసిన తల్లిదండ్రులకు, పూర్వ విద్యార్థులకు, పూర్వ ఆచార్యులకు మరియు పాఠశాల హితైషులందరికీ పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. ప్రవేశ పరీక్ష కోసం కరీంనగర్ జిల్లాతో పాటు వివిధ జిల్లాల నుండి తరలివచ్చారన్నారు.

# వరుస ప్రమాదాలు,వణుకుతున్న జనం..




**జమ్మికుంట, ఏప్రిల్ 20( మన వార్త (ప్రతినిధి):**
జమ్మికుంట హుజురాబాద్ రహదారి,జమ్మికుంట రైల్వే వంతెన పై గత వారం రోజులుగా వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి. వరుస ప్రమాదాలకు జనం జంకుతున్నారు. ప్రమాదాలకు ప్రాణాలు కోల్పోతున్నారు. సతగాత్రులు అవుతున్నారు. రోడ్డు పై వెళ్ళాలంటే ప్రమాదం ఎటు నుండి ఎలా వస్తుందో అని జనం వణుకుతున్నారు. ప్రమాదాల నివారణకు పటిష్ట,కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.